క్లుప్తంగా

కార్డ్స్ సంస్థ సేవలు ఎనలేనివి

ఫిరంగిపురం: కార్డ్స్ సేవాసంస్థ సేవలు ఎనలేనివని అంబేడ్కర్ దళిత ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ కృపాచారి అన్నారు. దీనాపూర్ కళాశాలలో గురువారం కార్డ్స్ సంస్థ వ్యవస్థాపకుడు టి.రంజన్‌బాబు జయంతిని పురస్కరించుకొని అంబేడ్కర్ దళిత ఓపెన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందించిన పదిమందికి అంబేడ్కర్ జాతీయ అవార్డులు అందజేశారు. కృపాచారి మాట్లాడుతూ పేద, బడుగు వర్గాల వారికి ఉన్నత విద్య కోసం అనేక పాఠశాలలు, కళాశాలలు స్థాపించి వారి విద్యను అందించారని చెప్పారు. వెడ్స్ సంస్థ డైరెక్టర్ స్వర్ణలత మాట్లాడుతూ పేద, నిరుపేద వర్గాల వారి ఉన్నతికి విద్య ఒక్కటే మార్గమని తలచి వారికి ఉచితంగా విద్యను అందించేందుకు రంజన్‌బాబు ఎంతో కృషి చేశారన్నారు. అనంతరం వివిధ రంగాల్లో పనిచేసిన వారిని సన్మానించారు. కార్యక్రమంలో దీనాపూర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీపీ పాఠశాలలో ఎంఈఓ తనిఖీలు



ఫిరంగిపురం: ఫిరంగిపురంలోని శాంతిపేట ఎంపీ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ షేక్ మహబూబ్‌సుభాని గురువారం సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల పాఠ్య, వర్క్, నోటు పుస్తకాలు ఉపాధ్యాయులు చూస్తున్నదీ లేనిదీ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు పాఠ్యంశాల బోధన ఏవిధంగా ఉన్నదీ, పాఠ్యాంశాలు బోధిస్తున్న వివరాలు అడిగారు. చదువులో వెనకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని సూచించారు. ఆయన వెంట మస్తాన్‌వలి ఉన్నారు.

ప్రతి విద్యార్థికి జగనన్న విద్యా కిట్లు అందేలా చూడాలి

మేడికొండూరు: జగనన్న విద్యా కిట్లు ప్రతి విద్యార్థికి అందేలా చూడాలని ఎంఈఓ-1 జి.ఏసురత్నం అన్నారు. మండల విద్యావనరుల కేంద్రంలో గురువారం ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యా శాఖలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు ప్రతి విద్యార్థికి తప్పకుండా అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వం అందించిన ఏకరూప దుస్తులు ప్రతి విద్యార్థి ఖచ్చితంగా ధరించి వచ్చేలా చూడాలని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం నాణ్యత ఉండాలని అన్నారు. యూడైస్ ఆన్‌లైన్ చేయాలని తెలిపారు. అమ్మ ఒడికి సంబంధించి ప్రతి విద్యార్థి ఈకేవైసి తప్పనిసరిగా చేయాలని తెలిపారు. మండల పరిషత్, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న నాడు-నేడు పనులు నిర్ణీత సమయంలోపు పూర్తయ్యేలా చూడాలని తెలిపారు. ముఖ్యంగా గ్రామాలలో డ్రాపౌట్స్ లేకుండా ప్రతి విద్యార్థితో మాట్లాడి స్కూల్లో చేర్పించాలని తెలిపారు. ఈ ఏడాది పదో తరగతి ఫెయిల్ అయ్యి స్కూలుకు రాకుండా పనులకు వెళ్లే వారిని గుర్తించి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి తిరిగి పదో తరగతిలో చేర్పించేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 అబ్దుల్ హలీం, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ



తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండలం చింతలపూడి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గురువారం నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఎంఈఓ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు కూడా భాగస్వామ్యం కావడం సంతోషదాయకం అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.భాస్కరరావు మాట్లాడుతూ తాడిబోయిన వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆయన కుమారుడు రామస్వామికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు విద్యలో రాణించాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తాడిబోయిన రామకృష్ణ, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ నాగాగొట్టి దుర్గ, స్థానిక నాయకులు నల్లమూకల వెంకటేశ్వరరావు, కుర్రా నాగయ్య, ఎల్.వెంకటేశ్వరగౌడ్, పాఠశాల అధ్యాపకులు ఉన్నం ప్రసాద్, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సత్వర సేవలు



అర్హత పత్రాలు అందజేస్తున్న ఏపీ ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మనందరెడ్డి

తాడేపల్లిరూరల్: ప్రజలకు సత్వర సేవలు అందించేందుకే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేసిందని తహసీల్దార్ ఎం.నాగిరెడ్డి అన్నారు. తాడేపల్లి పట్టణ పరిధిలోని 6,14,4,5 వార్డుల్లోను, వడ్డేశ్వరం సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా తహసీల్దార్ ఎం.నాగిరెడ్డి, నగర పాలక సంస్థ డెప్యూటీ కమిషనర్ బిక్కిరెడ్డి శివారెడ్డి, సెక్రటరి శ్రీనివాసరావు పాలొన్నారు. తాడేపల్లి రూరల్ ప్రాంతం వడ్డేశ్వరంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో తహసీల్దార్ నాగిరెడ్డి పాల్గొన్నారు. 4,5 వార్డులకు సంబంధించి 5వ సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శివారెడ్డి, 6, 14 వార్డుల్లో 6వ సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో సెక్రటరి శ్రీనివాసరావు పాల్గొన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో గృహసారథులు జేసీఎస్ కన్వీనర్లు మున్నంగి వివేకానందరెడ్డి, ఈదులమూడి డేవిడ్‌రాజు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాలస్వామిరెడ్డి, బీసీ విభాగం నాయకులు కత్తిక రాఘవరావు, కత్తిక మల్లికార్జునరావు (బుల్లబ్బాయి) గొడవర్తి శ్రీను, గృహసారథులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫిరంగిపురం: వలంటీర్లను కించపరిచేలా పవన్ కల్యాణ్ మాట్లాడటం సరికాదని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వలంటీర్లలో అధికశాతం మహిళలే ఉన్నారని వారిని కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు. ఇలా మాట్లాడితే ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఒక్క కుటుంబం సంతోషంగా ఉండాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలనే ఉద్దేశంతో పెట్టినదే వలంటీర్ల వ్యవస్థ అన్నారు. అనంతరం ధ్రువీకరణపత్రాలు అందజేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, వైస్ ఎంపీపీ మార్పుల విజయలక్ష్మి, సర్పంచ్ ఎం.విజయలక్ష్మి, డి.మెల్కియా, ఎం.సుధాకరరెడ్డి, ఎం.ఈశ్వరరెడ్డి, ఇందూరి శ్రీనివాసరెడ్డి, పి.శ్రీనివాసరెడ్డి, మస్తాన్‌వలి, చేవూరి రామమోహన్‌రెడ్డి, బద్దూరి శ్రీనివాసరెడ్డి, టి.కృష్ణ, టి.రామకోటయ్య, ఎ.తిరుపతిరెడ్డి, వేళాంగిణిరెడ్డి, ఎంపీడీఓ అనూరాధ, డీటీ రాజా రమేష్ మోహన్, ఏపీఎం సుజాత, ఏఓ రమణకుమార్, కార్యదర్శి వెంకట్రావు, వీఆర్వో పుల్లారావు పాల్గొన్నారు.

తాడేపల్లిరూరల్: ప్రజల ఇళ్లకు వెళ్లి మీకు ఏం కావాలి అని అడిగే వ్యవస్థ ఏ దేశంలో కూడా లేదని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష ద్వారా ఈ విధానానికి నాంది పలికారని దుగ్గిరాల ఎంపీపీ దానబోయిన సంతోషరూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణలు అన్నారు. దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు, పెదకొండూరు గ్రామాల్లో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కంఠంరాజు కొండూరులో ఎంపీపీ దానబోయిన సంతోషరూపవాణి మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సురక్ష ద్వారా ఉచిత సేవలు అందిస్తున్నారన్నారు. నూటికి నూరుశాతం ఈ కార్యక్రమం ప్రతి ఇంటికి చేరేలా చూడాలని సూచించారు. పెదకొండూరులో జెడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ మాట్లాడుతూ జగనన్న సురక్ష ద్వారా అందిస్తున్న 11 రకాల సర్టిఫికెట్లు తమకు అందలేదన్న ప్రశ్న ప్రజల నుంచి ఉత్పన్నం కాకుండా సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్లు పూర్తిస్థాయిలో సర్వే చేపట్టాలన్నారు. కార్యక్రమాల్లో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ బాజి, ఎంపీడీఓ కుసుమ శ్రీదేవి, గ్రామ సర్పంచ్‌లు ఉన్నం ఝాన్సీ, మేదర సౌజన్య, బీసీ విభాగం అధ్యక్షులు దానబోయిన వెంకటేశ్వరరావు (డీవీఆర్), శృంగారపాటి రత్నం, ఉప సర్పంచ్ మలినేని నాగలక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు మహబూబ్ సుభాని, కొండూరు సుమన్, ఈఓపీఆర్డి పి. శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, కన్వీనర్లు ధూళ్ల సాంబశివరావు, కావూరి అశోక్, దాసరి కేజియ, వలంటీర్లు సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త సురేష్‌కుమార్

మేడికొండూరు: రాష్ట్రంలో ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే వైఎస్సార్ సీపీ లక్ష్యమని ఆ పార్టీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. మేడికొండూరు మండలం పేరేచర్ల గ్రామసచివాలయం వద్ద గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మన్నవ స్వప్న, పేరేచర్ల గ్రామ సర్పంచ్ దేవరకొండ రాజ్‌కుమార్, జేసీఎస్ కన్వీనర్ అబ్బాస్, ఏపీఎం విజయభారతి, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి: ఎక్కడికక్కడ స్థానిక ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టామని ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి అన్నారు. నగరంలోని టీటీడీ కల్యాణ మండపంలో గురువారం 3,4 సచివాలయాల పరిధిలోని ఇందిరానగర్, గండాలయపేట, ద్వారకానగర్‌లకు చెందిన ప్రజలకు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 1913 సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించి లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నగర అడిషనల్ కమిషనర్ హేమమాలిని, అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరావు, పట్టణ జేసీఎస్ కన్వీనర్ మొహమ్మద్ ఫిరోజ్, ఆర్‌ఐ బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

వెలగపూడి(తాడికొండ): కులమతాలు, పార్టీలకతీతంగా సంక్షేమం అందిస్తున్న ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్‌కుమార్ అన్నారు. తుళ్లూరు మండలం వెలగపూడి, దొండపాడు గ్రామాల్లో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వివిధ సమస్యలపై దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు అర్హత పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ బండి ప్రసాద్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి కొప్పుల శేషగిరిరావు, శృంగారపాటి సందీప్, జొన్నలగడ్డ కిషోర్, కొమ్మినేని దత్తు, కొప్పుల ఆంద్రేయప్ప, డీజే శ్రీను, ఎంపీడీవో బి శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కత్తెర సురేష్‌కుమార్ విలేకరులతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ప్రజాసేవ చేస్తున్న వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు తగదని, నోరు అదుపులో పెట్టుకోపోతే ప్రజలే బుద్ధిచెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.



తాడేపల్లిలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న నగర పాలక సంస్థ సెక్రటరి శ్రీనివాసరావు



ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, ఏసీ హేమమాలిని



పెదకొండూరులో కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు ఎం.అరుణ, డీవీఆర్

తాడికొండ: జగనన్న సురక్షా పథకం అమలులో అధికారులు మీనమేషాలు లెక్కిస్తే చర్యలు తప్పవని ఏపీ ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మనందరెడ్డి హెచ్చరించారు. తాడికొండ సచివాలయం-1, 2లలో గురువారం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సురక్ష అజెండాను సభలో చదివి వినిపించని అధికారులకు ఆయన క్లాస్ తీసుకున్నారు. అధికారులు అప్పటికప్పుడు అజెండా పత్రాన్ని తీసుకొచ్చి చదివేందుకు యత్నించగా కరపత్రం లేకుండా చదివి వినిపించమనగా ఎవరూ చెప్పే ప్రయత్నం చేయకపోవడంతో ఆయన బాధ్యతగా పనిచేయాలని హితవు పలికారు. అనంతరం పలువురికి అర్హత పత్రాలు అందజేశారు. సర్పంచ్ తోకల సరోజినీ, మార్కెట్ యార్డు చైర్మన్ చిమటా పూర్ణచంద్రరావు, ఉప సర్పంచ్ ఉయ్యూరు వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లంపాటి రాఘవరెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ కార్యదర్శి తోకల నరసింహారావు, మండల ప్రత్యేకాధికారి పరిశ్రమల శాఖ డీఈఈ సుధాకర్, ఎంపీడీవో అత్తోట దీప్తి, తహసీల్దార్ జీవీఎస్ ఫణీంద్రబాబు పాల్గొన్నారు.

అన్నదాతలకు అండగా ఎమ్మెల్యే ఆర్కే

సొంత నిధులతో సమస్య పరిష్కారం

తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండలం మంచికలపూడిలో అన్నదాతలకు అండగా నిలబడి 24 గంటల వ్యవధిలో గురువారం సాయంత్రం నాటికి సమస్యను పరిష్కరించి రైతులకు ఎమ్మెల్యే ఆర్కే అండగా నిలిచారు. మంచికలపూడిలో రైల్వేలైన్ల అభివృద్ధి పనుల్లో భాగంగా డ్రెయిన్‌లు, పంట కాలువలు మూసివేయడంతో పంట పొలాలు నీటమునిగాయి. స్థానికంగా ఉన్న రైతులు ఎమ్మెల్యే ఆర్కేకు వాట్సప్ ద్వారా మెసేజ్ చేయడంతో సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా ఆ పనులు రైల్వేశాఖ చేయాల్సి ఉంది. వారు ఆ పనులు చేయాలంటే నెల 15 రోజుల వ్యవధి పడుతుందని తెలియజేశారు. ఆ లోపల రైతులు తీవ్రంగా నష్టపోతారని చెప్పినప్పటికీ వారి వద్ద నుంచి ఎటువంటి స్పందన రాకపోవడంతో ఎమ్మెల్యే ఆర్కే గురువారం సాయంత్రం నాటికి సమస్యను పరిష్కరిస్తానని రైతులకు హామీ ఇచ్చారు. 24 గంటల వ్యవధిలో పంట కాలువలో పూడిక తీయించి రైల్వే ట్రాక్‌ల వద్ద ఉన్న కల్వర్టుల దగ్గర నీరు ప్రవహించేలా చేశారు. తమ సమస్య 24 గంటల్లో పరిష్కారం కావడంతో మంచికలపూడి రైతులు హర్షం వ్యక్తం చేశారు.

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

ఫిరంగిపురం: పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని ఫిరంగిపురం సెక్టార్ వైద్యాధికారి టి.ఎస్తేరురాణి అన్నారు. మండలంలోని వేములూరిపాడు గ్రామంలో గురువారం ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా 104 వైద్యశిబిరం నిర్వహించారు. 74 మందికి వైద్య, రక్తపూత పరీక్షలు చేసి నెలకు సరిపడా మందులు అందజేశారు. అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాలలు, ఆపరేషన్లు చేయించుకున్న వారి వద్దకు వెళ్లి పరిశీలించారు. ఎంఎల్ హెచ్‌పీ స్వప్న, బాబురావు, ఆంతోనిరాణి, సుజాత, పద్మ, శాంతరాణి, శాంతకుమారి, జోజమ్మలు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి ఇరువురు ఎంపిక



అమూల్య



ఎ.ఉదయనాగలక్ష్మి

మంగళగిరి: మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని నూతక్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2022-23 విద్యా సంవత్సరం పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థిని బి.అమూల్య నూజివీడు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజీవ్‌రత్న గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అమూల్యకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

తాడేపల్లిరూరల్ : తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ పాఠశాలలో 2022-23 సంవత్సరంలో పదో తరగతి పూర్తిచేసుకుని జిల్లాలో రెండవ స్థానం సాధించిన విద్యార్థిని ఎ.ఉదయ నాగలక్ష్మికి నూజివీడు ఐఐటీలో సీటు లభించింది.

ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం జగన్ చిత్రాపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న నేతలు

తాడేపల్లి రూరల్: దళిత రైతులకు యాజమాన్య హక్కులుకల్పిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ తాడేపల్లి కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వడ్డాది మధుసూదనరావు ఆధ్వర్యంలో గురువారం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, ఏకలవ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాదిగ కార్పొరేషన్ కొమ్మూరి కనకారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భూమిలేని నిరుపేదలకు లంక భూముల కేటాయింపునకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం అభినందనీయమని అన్నా రు. రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వడ్డాది మధుసూదనరావు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. గుంటూరు కృష్ణ, ఎన్టీఆర్ వికలాంగుల విభా గం రీజనల్ కో ఆర్డినేటర్ దొండపాటి మధుకిరణ్, తాడేపల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముదిగొండ ప్రకాష్, మాజీ కౌన్సిలర్ వేముల లక్ష్మీరోజా, ప్రకాష్, మోహన్, బాబీ, అంబారావు, ఉప్పు శ్రీను పాల్గొన్నారు.

కేఎల్‌యూలో హైటెక్ హ్యాక్‌థాన్



విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ

తాడేపల్లిరూరల్: మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని వడ్డేశ్వరంలో ఉన్న కేఎల్ విశ్వవిద్యాలయంలో గురువారం హైటెక్ హ్యాక్‌థాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఎం.సుమన్ మాట్లాడుతూ వాతావరణంలో వచ్చే మార్పులపై పరిశోధనల గురించి బీటెక్ విద్యార్థులు జాతీయ స్థాయి హైటెక్ హ్యాక్‌థాన్ పేరుతో నిర్వహించే పోటీలకు ఈనెల 30 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.కె.రామకృష్ణ ఈసీఈ విభాగంలో పట్టా సాధించిన వారికి ఆర్థిక అభివృద్ధితోపాటు ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగ భద్రతపై ప్రసంగించారు. విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొ వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు చెక్

- జలజీవన్ మిషన్ ద్వారా రూ.14 కోట్లు మంజూరు
- అధికారులతో ఎమ్మెల్యే ఆర్కే సమీక్ష



తాడేపల్లిరూరల్: దుగ్గిరాల మండల ప్రజలకు సురక్షిత నీరు అందించేందుకు ఎమ్మెల్యే ఆర్కే కృషి కారణంగా జలజీవన్ మిషన్ ద్వారా రూ.14 కోట్లు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే ఆర్కే మండల అభివృద్ధి అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ దుగ్గిరాల మండలంలోని 18గ్రామాలకు రక్షిత తాగునీరు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుమారు రూ.14 కోట్ల నిధులు మంజూరు చేశాయని, ఇప్పటికే పనులు చేసేందుకు కాంట్రాక్టర్ల ఎంపిక పూర్తయిందని, రెండు మూడు రోజుల్లో ఈ పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. మండలంలోని 18 గ్రామాల్లో 1.20 లక్షల లీటర్లు, 15 వేల లీటర్ల ఓహెచ్‌యస్ఆర్ ట్యాంకులు ఏర్పాటు చేయనున్నామని, 70 కిలోమీటర్ల పైపులైన్ ఏర్పాటు చేయనున్నామని, 7-8 నెలల కాల వ్యవధిలో కార్యక్రమం పూర్తవుతుందని తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ నిర్మల, డీఈ రామకృష్ణ, ఎంపీడీఓ కుసుమ శ్రీదేవి, తహసీల్దార్ మల్లేశ్వరి, ఎంపీపీ డి.సంతోష రూపవాణి, జెడ్పీటీసీ సభ్యురాలు ఎం.అరుణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి కార్మెల్ మాత ఉత్సవాలు



కొండపై కార్మెల్‌మాత ఆలయం



కార్మెల్ మాత

ఫిరంగిపురం: స్థానిక కార్మెల్ కొండపై కార్మెల్‌మాత ఉత్సవాలు శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు బాలయేసు దేవాలయ విచారణ గురువులు పామిశెట్టి బాలస్వామి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ఉదయం కొండపైన దివ్యపూజాబలి కార్యక్రమాన్ని 113 తాళ్లూరు విచారణ గురువులు డి.రాకేష్‌రెడ్డి, సాయంత్రం కొండ దిగువ భాగంలో చెరుకుపల్లి విచారణ గురువులు అల్లం శౌరెడ్డి నిర్వహిస్తారన్నారు. 15వ తేదీ నాగార్జునసాగర్ రెక్టార్ పి.జోసఫ్ బాలసాగర్ దివ్యపూజాబలి నిర్వహిస్తారని చెప్పారు. సాయంత్రం దివ్యసత్ప్రసాదంతో ప్రదక్షిణ, ఆరాధన బాలయేసు దేవాలయం నుంచి కొండమెట్ల వరకు కొనసాగుతుందని చెప్పారు. 16న పి.బాలస్వామి, పి.తోమాస్, సీహెచ్ ప్రభుకుమార్‌ల ఆధ్వర్యంలో దివ్యపూజాబలి నిర్వహించనున్నట్లు తెలిపారు. దివ్యపూజాబలిలో పి.పాపయ్య, ఎల్.మర్రెడ్డి, సీహెచ్ జోసఫ్ కిరణ్‌లు పాల్గొంటారన్నారు. అంతేకాక కార్మెల్ మాత శతవార్షిక ముగింపు వేడుకల సందర్భంగా సమష్టి దివ్యపూజాబలి కార్యక్రమానికి గుంటూరు మేత్రాసన గురువులు చిన్నా భాగ్యయ్య పాల్గొంటారన్నారు. భక్తులకు కొండపైన తాగునీటి వసతి కల్పించామన్నారు. అనేక ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు పాఠశాలలో భోజన వసతి కల్పించినట్లు తెలిపారు.

అపర దానశీలి కారుమంచి వెంకట సుబ్బయ్య

- ముఖ ద్వారం, విగ్రహాన్ని ఆవిష్కరించిన కుటుంబ సభ్యులు
- ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు



కారుమంచి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు

మంగళగిరి: అపర దానశీలి కారుమంచి వెంకట సుబ్బయ్య చౌదరి అని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) కొనియాడారు. నగర పరిధిలోని గోలివారి తోట సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కారుమంచి వెంకటసుబ్బయ్య చౌదరి విగ్రహంతోపాటు ముఖ ద్వారాన్ని ఆయన కుటుంబసభ్యుల చేత ఎమ్మెల్యే ఆర్కే గురువారం ఆవిష్కరింపజేశారు. తొలుత సెంటర్‌లోని మహాత్మాగాంధీ, బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవనరామ్, మదర్ థెరిస్సా, జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రోడ్డుకు కారుమంచి వెంకట సుబ్బయ్యచౌదరి పేరుతో ఏర్పాటుచేసిన ముఖ ద్వారాన్ని ఆయన సతీమణి ద్రౌపదీదేవి శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం అక్కడే ఏర్పాటుచేసిన వెంకటసుబ్బయ్య చౌదరి విగ్రహాన్ని ఆయన సతీమణి ద్రౌపదీదేవితోపాటు కుమారుడు, కుమార్తెలు, కుటుంబ సభ్యులతో ఆవిష్కరింపజేశారు. వెంకటసుబ్బయ్య విగ్రహానికి ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవిలతోపాటు వెంకటసుబ్బయ్య కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకటసుబ్బయ్య చౌదరి ప్రజావసరాల కోసం తన సొంత భూములను దానం చేసి ఉదారతను చాటుకున్నారని కొనియాడారు.వెంకట సుబ్బయ్య కుమారులు లక్ష్మీనరసింహారావు, లీలాశంకర్, కుమార్తెలు పుణ్యవతి, మహిమారాణిలతోపాటు కుటుంబ సభ్యులు, కమిషనర్ యు శారదాదేవి, డీఈ కృష్ణారెడ్డి, ఏఈ కిషోర్, వైఎస్సార్ సీపీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు ఎం.మల్లేశ్వరరావు, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ డి.శివపార్వతి, సీనియర్ నాయకులు ఈపూరి ఆదామ్, పచ్చల శ్యామ్‌బాబు ఉన్నారు.

నిర్ణీత సమయంలోనే ప్రజా సమస్యలు పరిష్కరించాలి

మేడికొండూరు: ప్రజల నుంచి వచ్చే సమస్యలు నిర్ణీత సమయంలో పరిష్కరించాలని వైఎస్సార్ సీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. ఎంపీపీ మన్నవ స్వప్న అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. తొలుత గతంలో సమావేశంలో వివిధ శాఖల అధికారులు తీసుకున్న లక్ష్యాలను ఏమేరకు నెరవేర్చారనే అంశంపై సమీక్ష జరిపారు. మండలంలో విద్యుత్ శాఖకు సంబంధించిన సమస్యలు సభ దృష్టికి తీసుకువచ్చారు. వాటి విషయంపై సంబంధిత శాఖ అధికారులు దృష్టిలో పెట్టి వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. సురేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యం, డ్రెయినేజీ వ్యవస్థలను మెరుగుపరచాలని ఆయా గ్రామ పంచాయతీల సెక్రెటరీలకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందేలా చూడాలని తెలిపారు. ప్రస్తుత సమావేశంలో అన్ని శాఖల అధికారులు అభివృద్ధి పనులకు సంబంధించి తీసుకున్న టార్గెట్లు తప్పక పూర్తిచేయాలని తెలిపారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యులు కందుల సిద్ధయ్య, ఎంపీడీఓ కె ప్రభాకరరావు, ఈఓపీఆర్డీ పి రవికుమార్, పలు శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం

తాడేపల్లిరూరల్: నగర పాలక సంస్థ పరిధిలోని వడ్డేశ్వరానికి చెందిన పటాన్ మౌలాలి, పఠాన్ నాగులులకు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఎమ్మెల్యే ఆర్కే ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని బాధితులకు వైఎస్సార్ సీపీ బీసీ విభాగం నాయకులు కత్తిక రాఘవరావు, కత్తిక మల్లికార్జునరావు (బుల్లబ్బాయి) గురువారం అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వడ్డేశ్వరం కన్వీనర్ గొడవర్తి శ్రీను, కన్వీనర్ షేక్ మీరాసా, వడ్డేశ్వరం లక్ష్మణ్, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.